క్లుప్తంగా

ఓంకార్‌కు నివాళి


ఓంకార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి: ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ వర్ధంతిని శనివారం స్థానిక సీపీఎం కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూలే, అంబేద్కర్ ఆశయసాధన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, మాజీ ఎంపీపీ సీతయ్య, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర నాయకుడు వరికుప్పల వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం చాకలిగూడెం, లోయపల్లి, రామన్నగూడెం గ్రామాల్లో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది మధుసూదన్, యాకయ్య, లింగయ్య, అర్జున్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

మద్దిరాల : మండలంలోని ముకుందాపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థులు మహ్మద్ జియా, జనగం యశ్వంత్, ఆకుల రామకృష్ణ శనివారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. రూ.30వేల విలువైన బ్యాగులు అందించిన దాతలను ఇన్‌చార్జి హెచ్‌ఎం పాల్వాయి నాగయ్య అభినందించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శరీర దానం ఒక సామాజిక స్ఫూర్తి


అంగీకార పత్రం అందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు

సూర్యాపేట : వ్యక్తి మరణించిన తర్వాత అతడి శరీరాన్ని దానం చేయడం వల్ల వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగపడుతుందని, ఇది మానవాళికి అందించే అద్భుత సామాజిక స్ఫూర్తి అని సూర్యాపేట స్పందన అవయవ దాన సంస్థ ప్రతినిధులు అన్నారు. శనివారం వెంకటేశ్వర కాలనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు పులుసు వెంకటయ్య, స్వరాజ్యం దంపతులు తమ మరణానంతరం శరీర దానం చేసేందుకు అంగీకార పత్రాన్ని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, మిట్టకోల కోటయ్యకు అందించారు. కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు గుండా రమేశ్ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న అనంతుల శ్రీనివాస్

పెన్‌పహాడ్ : మండలంలోని చెట్లముకుందాపురంలో కనకదుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కీర్తి దంపతులు శనివారం రూ.50,116, మామిడి వెంకటరమణ మూర్తి రూ.25,116 అందించారు. దాతలను దేవాలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో అనంతుల సతీశ్, మోదాల వెంకటేశ్వర్లు, గండు శ్రీను, తాళ్లూరి లక్ష్మీనారాయణ, సింగం వెంకన్న పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం ప్రారంభం


అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులో సాగర్ ఎడమకాలువ ప్రధాన లాకుల వద్ద గల శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో గల అన్నదాన సత్రంలో అయ్యప్ప మాలధారులకు ప్రతి యేటా నిర్వహించే అన్నదాన కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఈనెల 18నుంచి నవంబర్ 27వరకు 41రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాస్ గురుస్వామి తెలిపారు.శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 200 మంది మాలధారులు, ఆలయ పూజారి నరమనేని రామారావు, కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


నూతనకల్‌లో ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు


సూర్యాపేట డిపో వద్ద బీసీ సంఘం నాయకుల ధర్నా


అర్వపల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు


సూర్యాపేటలో ధర్నా చేస్తున్న టీఆర్‌పీ నాయకులు

బీసీ రిజర్వేషన్లను ఆమోదించాల్సిందే

- అఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల డిమాండ్
- జిల్లా వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్

భానుపురి (సూర్యాపేట) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద వైఖరిని విడనాడాలని, బిల్లును ఆమోదించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో విజయవంతమైంది. అఖిలపక్ష పార్టీల నాయకులు ఉదయం నుంచే కొత్త బస్టాండ్, ఆర్టీసీ డిపో వద్దకు చేరుకొని గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. పట్టణంలో వర్తక, వాణిజ్య, వ్యాపార కేంద్రాలతో పాటు పెట్రోల్ బంకులు, విద్యా సంస్థలు, బ్యాంకులను మూసి వేయించారు. ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్ కుమార్, తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇన్‌చార్జి కుంట్ల ధర్మార్జున్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, ఎమ్మార్పీఎస్ నాయకులు యాతాకుల రాజయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, అఖిలపక్ష నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, ఆకుల లవకుశ, రఫీ, కిషన్ నాయక్, బూర వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు, చామల అశోక్, సయ్యద్, కునుకుంట్ల సైదులు, పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్, గట్ల రమాశంకర్, నారా బోయిన కిరణ్, పేర్ల నాగయ్య, గొడ్డలి నరసన్న, కోడి లింగయ్య, కంచు కొమ్ముల వెంకట్, మట్టిపల్లి మల్లేష్, కొమ్ము వెంకన్న, దాసరి వెంకన్న యాదవ్, విద్యార్థి సంఘాల నాయకులు ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన లింగయ్య, అనంతుల మధు, భాష వంగు సునీల్, నిద్ర సంపత్, పాల్గొన్నారు. సూర్యాపేట వాణిజ్య భవన్ సెంటర్‌లో బీసీ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నిరసన తెలిపారు.


సూర్యాపేట డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు


సూర్యాపేట పట్టణంలో నిర్మానుష్యంగా మారిన పూల సెంటర్ రోడ్డు

ప్రశాంతంగా బీసీ బంద్

తుంగతుర్తి : అఖిలపక్ష నాయకులు, బీసీ సంఘాల నేతలు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలను బంద్ చేయించారు. కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, సీపీఐ, న్యూ డెమోక్రసీ, సీపీఎస్‌యూ నాయకులు రాజారాం, నాగమల్లు, లింగయ్య, ఓరుగంటి అంతయ్య, ఉప్పల సోమయ్య, సత్యనారాయణ, సోదగాని రాజయ్య, జలంధర్ రాంబాబు, మాచర్ల అనిల్, కొండరాజు కటక వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, రవికుమార్ పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు నారాయణదాసు, నాయకులు నాగరాజు, కత్తుల నరేశ్, ఉప్పుల లింగయ్య పాల్గొన్నారు.

నూతనకల్‌లో

నూతనకల్ : బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బ్యాంకులను మూసి వేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ , బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో

అర్వపల్లి: అఖిలపక్షాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అనంతరం హైవేపై రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, వేల్పుల రమేశ్, అఖిలపక్షాల నాయకులు యాకలక్ష్మి, వజ్జె శ్రీనివాస్, శంకర్, పోలెబోయిన కిరణ్, బైరబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అవిలయ్య, దాసరి సోమయ్య, మహారాజు, సోమేశ్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, వీర పాపయ్య, రామకోటి, వెంకట్ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో

తిరుమలగిరి (తుంగతుర్తి) : బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసి వేయించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు, రైతు సంక్షేమ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే ధృడ సంకల్పంతో ఉందన్నారు. అనంతరం స్థానిక చౌరస్తాలో ప్రతిష్ఠించిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్సోజు నరేశ్, కొమ్మినేని సతీశ్, రాంప్రభు, కొత్తగట్టు మల్లయ్య, వై.దీన్‌దయాళ్, ఎల్లంల యాదగిరి, చేను శ్రీనివాస్, రాముగౌడ్, కందుకూరి సోమయ్య, లక్ష్మయ్య, ప్రవీణ్, ఖాసిమ్, షకీల్, బ్రహ్మం, రవీందర్, నవీన్, కృష్ణమాచారి, కడెం మల్లయ్య, లింగయ్య, చంద్రమౌళి, సోమనారాయణ, సోమయ్య, సుధాకర్, కిష్టునాయక్, సోమనర్సయ్య పాల్గొన్నారు.

మద్దిరాలలో..

మద్దిరాల : మండల కేంద్రంలో వ్యాపారులు షాపులను స్వచ్ఛందంగా మూసి బందుకు మద్దతు తెలిపారు. ప్రజా సంఘాలు, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

నాగారంలో..

నాగారం : కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ధర్మ సమాజ్ పార్టీల నాయకులు వేర్వేరుగా సూర్యాపేట-జనగాం జాతీయ రహదారిపై ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండలాధ్యక్షుడు తొడుసు లింగయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, పానుగంటి నర్సింహారెడ్డి, యలమకంటి సోమన్న, ఎస్‌కే.వలీ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు గుండగాని అంబయ్య, యారాల నర్సింహారెడ్డి, ఈరేటి అంజి, ఈదుల కిరణ్, చిల్లర చంద్రమౌళి, న్యూడెమోక్రసీ నాయకులు సంపెట కాశయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, కడియం కుమార్, గుడిపూడి వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాయకులు నాగార్జున, గైగుళ్ల నిరంజన్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్‌లో

పెన్‌పహాడ్ : బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలోని సూర్యాపేట-మిర్యాలగూడ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, నాయకులు వెన్న సీతారాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగేశ్వరరావు, మేకల శ్రీను, యగ్గడి మురళి పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్)లో

ఆత్మకూర్ (ఎస్): అఖిలపక్ష పార్టీలు, బీసీ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ చేయించారు. ర్యాలీ నిర్వహించారు.

చివ్వెంల మండలంలో..

చివ్వెంల(సూర్యాపేట) : అఖిల పక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఖమ్మం-సూర్యాపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మట్టపల్లి సైదులు, మండల కార్యదర్శి ఇట్టమళ్ల స్టాలిన్, బీఆర్‌ఎస్ నాయకుడు జూలకంటి జీవన్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, కాంగ్రెస్ నాయకులు ఎండీ జాఫర్, ఎండీ మునీర్ ఖాన్, కోడి వెంకన్న, శిగ నర్సయ్య, మోర కోటి, శిగ సైదులు, దిలీప్, భిక్షం పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ధర్నా



కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు

సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, న్యాయవాదులు వసంత సత్యనారయణ పిళ్లే యాదవ్, తల్లమల్ల హస్సేన్, బాణాల విజయ్‌కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, దొంతరబోయిన నారాయణ. తోగటి మురళి, కంచుకొమ్ముల వెంకట్, కిశోర్, సుధీర్, బట్టిపల్లి ప్రవీణ్‌కుమార్, కట్ల సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు


పెన్‌పహాడ్ : రాస్తారోకో చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


సూర్యాపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు


చివ్వెంల : మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న అఖిల పక్ష నాయకులు


మద్దిరాలలో షాపులను మూసివేసి నిరసన తెలుపుతున్న వ్యాపారులు


తుంగతుర్తిలో రాస్తారోకో నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


సూర్యాపేటలో ధర్నా చేస్తున్న మిత్ర మండలి నాయకులు


తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు


నాగారంలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు


అర్వపల్లి : సూర్యనాయక్‌తండాలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్వప్న


పెన్‌పహాడ్ : కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ లాలు, పీఏసీఎస్ చైర్మన్ సీతారాంరెడ్డి

పెన్‌పహాడ్ : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ లాలు, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి కోరారు. చీదెళ్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్‌ను పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ అనిల్‌కుమార్, సీఈఓ సోమ్లానాయక్, తూముల ఇంద్రసేనారావు, వెంకట్‌రెడ్డి, ధర్మయ్య, కీర్తి వెంకట్రావుగౌడ్, లక్ష్మీకాంతరావు, ఏఈఓ వికాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అర్వపల్లి: మండలంలోని సూర్యనాయక్‌తండాలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బొడ్డు స్వప్న ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు, సీసీలు గిరిసాయిరాం, నాగార్జున, మాజీ సర్పంచ్ స్వాతీరవీందర్‌నాయక్, వీఓఏ సునీత, సమాఖ్య అధ్యక్షురాలు తారవెంకన్న, నున్న యాదగిరి, నర్సింహ, భద్రు పాల్గొన్నారు.

కస్తూర్బాలో మాక్ పోలింగ్

- స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన

తుంగతుర్తి : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఓటుహక్కు వినియోగించుకోవడం, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులే ప్రజాప్రతినిధుల స్థానాలకు నామినేషన్ దాఖలు చేయడం, ప్రచారం నిర్వహించారు. విద్యార్థులు బారులు దీరి మరీ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఓట్లను లెక్కించి విజేతను ప్రకటించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఓటు వేసేందుకు బారులు దీరిన విద్యార్థులు

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

నాగారం : మండలంలోని మామిడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు బొడ్డు సుందర్, ఆర్‌ఎంపీ వైద్యుడు మామిడి మురళీ సాయంతో విద్యార్థులకు టై, బెల్టులు, ఐడీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలుకూరి యాకూబ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీధర్, సెక్రటరీ రమేశ్‌నాయక్, సభ్యులు సుందర్, జలగం రామచంద్రన్‌గౌడ్, కృష్ణమాచారి, గిరిగౌడ్, నాగచారి, మురళీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు టై, బెల్టులను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆర్థిక సాయం

నూతనకల్ : మండలంలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సామ సరోజనమ్మ ఇటీవల మృతి చెందింది. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, బాణాల వీరారెడ్డి, దేశబోయిన మల్లయ్య, కూసు లింగయ్య, ఉప్పలయ్య, జటంగి శేఖర్, పెద్దింటి మల్లారెడ్డి, మున్నా మల్లయ్య, ఉప్పునూతల కృష్ణయ్య, బాణాల వెంకట్‌రెడ్డి, జటంగి సాడయ్య పాల్గొన్నారు.

పశు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- పశు సంవర్ధకశాఖ ఏడీ వెంకన్న


టీకాల పంపిణీని పరిశీలిస్తున్న ఏడీ వెంకన్న

పెన్‌పహాడ్ : పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ ఏడీ వెంకన్న సూచించారు. శనివారం మండలంలోని ధర్మాపురం, పొట్లపహాడ్ గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. మండలంలో ప్రతి పశువుకు టీకా వేయడంతో పాటు చెవి పోగులు వేసి వచ్చే నెల 14లోగా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు కిరణ్‌కుమార్, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి


క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

అర్వపల్లి: క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేశ్‌నాయక్ కోరారు. మండలంలోని సూర్యనాయక్‌తండాలో శనివారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మందికి వైద్య పరీక్షలు చేశారు. క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉంటే సమీప వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. టీబీ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, చొక్కయ్య, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతికి సంతాపం

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రాంపాక బుచ్చయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆపార్టీ మండలాధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ ఆయన ఇంటికి వెళ్లి బుచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బీఆఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.